



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 278 | గురువారం 23 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# కాల్పుల విరమణ పొడిగింపు

- చర్చలు ముగిసే వరకు అమలులో ఉంటుందన్న ట్రంప్
- ఇరాన్ ఓడరేవుల దిగ్బంధం కొనసాగుతుందని స్పష్టీకరణ
- ఇది ఆకస్మిక దాడుల కోసం ఆడుతున్న నాటకం : ఇరాన్



**టెహ్రాన్, వాషింగ్టన్ -సూర్య వాస్తవం:**

పశ్చిమాసియా సీజ్‌ఫైర్ విషయంలో మరో కీలక పరిణామం చోటు చేసు కున్నది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ మరో సారి పొడిగించారు. సైనిక చర్యను జాప్యం చేయాలని, దౌత్యానికి సమయం ఇ వ్వాలని పాకిస్తాన్ కోరిందని, ఆ మేరకు నిర్ణయం తీసుకున్నామని ట్రంప్ తెలి పారు. అయితే ఇరాన్ ఓడరేవుల దిగ్బ ంధం కొనసాగుతుందని, తమ సైన్యం అప్రమత్తంగా సిద్ధంగా ఉంటుందని చెప్పారు. కాగా కాల్పుల విరమణ ఒప్పం దాన్ని పొడిగించిన ట్రంప్‌కు పాక్ ప్రధాని షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం దౌత్య యత్నాల కొనసాగింపుకు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. చర్చల ద్వారా పరిష్కారం కనుగొనేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలు కొనసాగిస్తుందని చెబుతూ ఇరు పక్షాలు కాల్పుల విర మణను గౌరవించి, తదుపరి విడత చర్చలలో సమగ్ర శాంతి ఒప్పందం దిశగా కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఒప్పందం పొడిగింపు వెనుక...**

ట్రంప్ మంగళవారం మధ్యాహ్నం శ్వేతసౌధంలో తన జాతీయ భద్రతా బృందంతో సమావేశ మయ్యారు. ఇరాన్ విషయంలో ఏంచేయాలన్న

- మిగతా 2లో..

## తమిళనాడు వ్యాప్తంగా, బెంగాల్‌లో తొలి దశకు

# నేడు ఓటింగ్

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:**



ఐదు అసెంబ్లీ ఎన్నికలకు భాగంగా గురు వారం తమిళనాడులోనూ, పశ్చిమ బెంగాల్‌లో తొలి దశ ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తుండగా, బెంగాల్‌లో 16 జిల్లాల్లోని 152 స్థానాలకు పోలింగ్‌కు జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్‌కు అనుమతిస్తారు. ఉత్తర బెంగాల్ లోని కూచ్ బెహార్, అలీపుర్‌దువార్, జల్‌పై గురి, డార్జిలింగ్, కాలింపాంగ్,

- మిగతా 2లో..



## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు

# కన్నుమూత

- వయోభారంతో ఆస్పత్రిలో తుదిశ్వాస
- నేడు అంత్యక్రియలు

**బంజారాహిల్స్/జూబ్లీహిల్స్ - సూర్య వాస్తవం:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు(90) కన్నుమూశారు. వయో సంబంధిత అనారోగ్య సమస్యలతో హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన బుధవారం

- మిగతా 2లో..

## బంగ్లాదేశ్ కంటే

# భారత్ వెనుకంజ

## పడిపోయిన తలసరి ఆదాయం : ఐఎంఎఫ్ వెల్లడి

**ప్రపంచంలోనే కీలక ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోందని.. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో దూసుకుపోతున్నా మంటూ మోడీ ప్రభుత్వం చేస్తున్న ఆర్భాటపు ప్రచారాలకు క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) నివేదిక తేల్చింది.**

**వాషింగ్టన్/న్యూఢిల్లీ -సూర్య వాస్తవం:**



ప్రపంచంలోనే కీలక ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోందని.. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో దూసుకుపోతున్నామంటూ మోడీ ప్రభుత్వం చేస్తున్న ఆర్భాటపు ప్రచారాలకు క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) నివేదిక తేల్చిపడేసింది. భారత స్థూలదేశీయో త్పత్తి (జీడీపీ) పెరుగుతున్నప్పటికీ.. ప్రతి భారతీయుడి సగటు తలసరి ఆదాయంలో మాత్రం పొరుగున ఉన్న చిన్న దేశమైన బంగ్లాదేశ్ కంటే వెనుకబడి ఉందని వెల్లడించింది. ఐఎంఎఫ్ తాజాగా విడుదల చేసిన 'వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్-2026' రిపోర్ట్ ప్రకారం.. ఈ ఏడాది బంగ్లాదేశ్ తలసరి జీడీపీ 2,911 డాలర్ల (రూ.2.73 లక్షలు)కు చేరుతుందని అంచనా వేసింది. ఇదే సమయంలో భారతీయుల తలసరి ఆదాయం 2,812 డాలర్లు (రూ.2.64 లక్షలు)గా ఉండొచ్చని పేర్కొంది. అంటే సగటు బంగ్లాదేశ్

- మిగతా 2లో..



## రాహుల్‌గాంధీపై పరువునష్టం కేసు

- 2కి తీర్పు రిజర్వ్

**సుల్తాన్‌పూర్ -సూర్య వాస్తవం:**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై పరువునష్టం కేసులో తీర్పును మే 2వ తేదీకి తీర్పును స్థానిక ఎంపి, ఎమ్మెల్యేల కోర్టు రిజర్వ్ చేసింది. స్థానిక బిజెపి నాయకుడు విజరు మిశ్రా ఫిర్యాదు మేరకు 2018 అక్టోబర్‌లో ఈ పరువునష్టం కేసు నమోదయింది. అప్పటి బిజెపి అధ్యక్షులు, ప్రస్తుత కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై రాహుల్‌గాంధీ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారనే ఫిర్యాదుతో ఈ కేసు నమోదయింది. ఈ కేసులో 2024 ఫిబ్రవరి 20న కోర్టు ఎదుట రాహుల్‌గాంధీ లొంగి పోయారు. దీంతో కోర్టు రూ. 25 వేల చొప్పున రెండు పూచీకత్తులపై రాహుల్ గాంధీకి కోర్టు బెయిల్ మంజారు చేసింది. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్‌లో ఉంచింది.

## నేడు రాంబిల్లికి

# చంద్రబాబు రాక

**అనకాపల్లి - సూర్య వాస్తవం:**



అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజక వర్గం రాంబిల్లిలో 'రెన్యూ' ఫొటో వోల్టాయిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు భూమిపూజకు ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం రానున్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, డిఐజి గోపీనాథ్‌జట్టి, జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా, జాయింట్ కలె

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఆందోళనకరంగా

# జననాల రేటు

- సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు




**అమరావతి -సూర్య వాస్తవం:**

రాష్ట్రంలో జననాల రేటు అందోళనకరం గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్పై బుధవారం ఆయన కీలక శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1.5 శాతంగా జననాల రేటు ఉందని ఈ సమావేశంలో అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి జననాల రేటును పెం చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అందరికీ ఆరోగ్యాన్ని అందించేందుకు సంజీవని, అభివృద్ధిలో మహిళా ఉద్యోగులు, కార్మికుల పాత్రను పెంచేందుకు శక్తి, వృద్ధుల కోసం క్షేమ, 80 శాతం వరకు

- మిగతా 2లో..



## నాదెండ్ల భాస్కరరావు మరణం రాష్ట్రానికి తీరని లోటు



## నేడు 95 మండలాల్లో తీవ్ర వడగాలులు



## బ్రాండ్ ఆధారంగా

# ప్రాధాన్యత

- మూడు కేటగిరీలుగా విభజించండి
- పరిశ్రమల శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్-సూర్య వాస్తవం**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్న పరిశ్రమలు, సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సీఎం ఏ రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వాటిలో పేరున్న బ్రాండ్ సంస్థలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న అన్ని సంస్థలనూ అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలనీ, వారితో తరచుగా మాట్లాడు తూ అనుమతులు, భూ కేటాయింపుల అంశాల్లో

- మిగతా 2లో..

## తమిళనాడు వ్యాప్తంగా, బెంగాల్‌లో తొలి దశకు నేడు ఓటింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర దినాజ్ పూర్, దక్షిణ్ దింజాపూర్, మాల్దా జిల్లాలోనూ, దక్షిణ బెంగాల్‌లో ముర్షిదాబాద్, పశ్చిమ్ బర్ధమాన్, బీర్భూమ్,పుర్బా మేదినీపూర్, పశ్చిమ్ మెదినీపూర్, బంకురా, పురూలియా, ఝర్‌గ్రామ్ జిల్లాల్లోనూ ఎన్నికలు జరగనున్నాయి. బెంగాల్‌లో ఎన్నికల కోసం ఇసి భారీ ఏర్పాట్లను చేసింది. దాదాపు 2.5 లక్షల మంది సిబ్బందితో పాటు రికార్డు స్థాయిలో 2,450 కంపెనీల కేంద్ర పారామిలిటరీ బలగాలను మోహరించింది. ఎఐ మద్దతుతో 152 నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను అమలు చేస్తోంది. బెంగాల్‌లోని మిగిలిన 142 స్థానాలకు ఈ నెల 29న రెండో దశలో పోలింగ్ నిర్వహిస్తారు. దీంతో ఐదు అసెంబ్లీకు ఎన్నికలు పూర్తవుతాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## ఆందోళనకరంగా జననాల రేటు

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి అవకాశాలను పెంచేందుకు నైపుణ్యం తదిరత పథకాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని అన్నారు.. అన్ని శాఖల అధికారులు ఈ ఐదు అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. అంతకు ముందు అధికారులు మాట్లాడుతూ విశాఖపట్నంలో అతి తకుకవగా 1.32 శాతంగా సంతానోత్పత్తి నమోదుకాగా, కడప జిల్లాలో అత్యధికంగా 1.91 శాతం గుర్తించినట్లు అధికారులు వివరించారు. ఇలాగే కొనసాగితే 2036 నాటికి వృద్ధుల జనాభా 19 శాతంగా ఉంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మధ్య వయసుగల వారు 32.5 శాతంగా ఉన్నారని, ఇది భవిష్యత్తులో రెట్టింపుగా మారుతుందని లెక్కగట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక, మహిళా సంక్షేమం, వైద్యం, కార్మిక, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బ్రాండ్ ఆధారంగా ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన ప్రతిపాదనలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపాలని సూచించారు. బుధవారం సీఎం నివాసంలో పరిశ్రమలశాఖపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ ఉన్నతాధికా రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై సీఎం రేవంత్‌రెడ్డికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. వివిధ వేదికలపై ప్రభుత్వంతోఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలు తమ కార్యకలాపాలు మొదలు పెట్టేలా చూడాలని సీఎం ఆదేశించారు. దానికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని దిశానిర్దేశం చేశారు. పెట్టుబడులకు సంబంధించి దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో జరిగిన పారిశ్రామిక ఒప్పందాలు, వాటి పురోగతిపై చర్చించారు. ఒప్పందాల ప్రకారం ఇప్పటి వరకు గ్రౌండ్ అయిన కంపెనీలు, పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో ఆయా సంస్థలకు ప్రాధాన్యతల వారీగా కేటాయించాల్సిన భూ వివరాలపైనా సమీక్ష నిర్వహించారు. కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. డేటా సెంటర్లకు అవసరమైన నీటిని సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ (ఎస్టీపీ) ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు.

## నేడు 95 మండలాల్లో తీవ్ర వడగాలులు

### - విపత్తుల నిర్వహణ సంస్థ

**అమరావతి -సూర్య వాస్తవం:**

రాష్ట్రంలో ఈ నెల 23న 95 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, మరో 101 మండలాల్లో వడగాడ్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. 24న 50 తీవ్ర వడగాడ్పులు, 52 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని ఆ సంస్థ ఎమ్‌డి ప్రఖర్ జైన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కడపలో బుధవారం గరిష్టంగా 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని తెలిపారు. గురువారం శ్రీకాకుళం జిల్లాలో 19 మండలాలు, విజయనగరం 24, పార్వతీపురం మన్యం 3, అల్లూరి సీతారామరాజు 5, పోలవరం 8, విశాఖపట్నం 1, అనకాపల్లి 13, కాకినాడ 10, తూర్పుగోదావరి 6, ఏలూరు 3, ఎన్‌టిఆర్ 3 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని వెల్లడించారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవులోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలన్నారు. అలాగే కళ్లు రక్షణ కోసం నాణ్యమైన సన్ గ్లాసెస్ ఉపయోగించాలన్నారు. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బిపి ఉన్నవారు ఎండలో తిరగరాదన్నారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

## నాదెండ్ల భాస్కరరావు మరణం రాష్ట్రానికి తీరని లోటు

### - నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల సంతాపం తెలిపిన జగన్

**అమరావతి -సూర్య వాస్తవం:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు ఈ రోజు కన్నుమూసిన సంగతి తెలిసిందే. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఏపీ రాజకీయాల్లో నాదెండ్ల భాస్కరరావు విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రజాసేవలో ఆయన నిబద్ధత, రాజకీయ అనుభవం తరతరాలకు ఆదర్శమని చెప్పారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.

## కాల్పుల విరమణ పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

దానిపై వారితో చర్చించారు. ఎందుకంటే ఇరాన్ తో రెండు వారాల కాలానికి కుదుర్చు కున్న కాల్పుల విరమణ ఒప్పందం గడువు సమీపిస్తుండడంతో ఏదో ఓ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇరాన్‌తో రెండో విడత చర్చల కోసం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పాకిస్తాన్ బయలుదేరడానికి ముందు జాయింట్ బేస్ ఆండ్రూస్‌లోని రన్‌వేపై ఎయిర్ ఫోర్స్ టు విమానం సిద్ధంగా ఉంది. కానీ చర్చల విషయంలో ఇరాన్ నుంచి ఎలాంటి సానుకూలత వ్యక్తం కాక పోవడంతో అమెరికాకు ఏం చేయాలో తెలియని అయోమయ పరిస్థితి ఎదు రైంది. చర్చల సందర్భంగా ఇరాన్ అంగీకరించాల్సిన జాబితాను అమెరికా అంతకుముందే పంపింది. కానీ టెహ్రాన్ నుంచి ఎలాంటి సమాధానం లేదు. దీంతో చర్చల కోసం పాకిస్తాన్ వెళ్లినా సాధించే దేముంటుందన్న అనుమానం వ్యక్తమైంది.

శ్వేత సౌధంలో ట్రంప్, వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రుబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్ సేథ్, జాయింట్ చీఫ్స్ చైర్మెన్ డాన్ కెయిన్, సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ సమావేశమై ఇరాన్ స్పందన కోసం వేచి చూశారు. వాన్స్ బృందం ఎయిర్ ఫోర్స్ టు విమానం ఎక్కే లోపు ఇరాన్ నుంచి ఏదో ఒక స్పందనను రాబట్టాల్సిందిగా అమెరికా అధికారులు పాక్ సైన్యా ధ్యక్షుడు అశిం మునీర్‌ను కోరారు. అయినప్పటికీ ఫలితం శూన్యం.

### అమెరికాకు లేని స్పష్టమైన సమాచారం

ఇరాన్ అగ్ర నాయకత్వంలో నెలకొన్న అభిప్రాయ బేధాల కారణం గానే అక్కడి నుంచి తమకు సమా ధానం రావడం లేదని అమెరికా అధికారులకు పాక్ మధ్యవర్తులు తెలియజేశారని సమాచారం. అసలు ఇరాన్ నూతన సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నారా, లేదా కింది స్థాయి వ్యక్తులు ఆయన కోరుకుంటున్న దేమిటో ఊహిం చుకొని ఆ ప్రకారం నడుచుకుంటు న్నారా అనేది కూడా అమెరికా నేతలకు తెలియడం లేదు. ఇలాంటి పరిస్థితుల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గడువును ట్రంప్ మరోసారి పొడిగించారు. అయితే కాలపరిమితిని మాత్రం విధించలేదు. యురేనియం శుద్ధి, నిల్వ లపై ఇరాన్ ప్రభుత్వాధికారుల మధ్య తీవ్ర అభిప్రాయబేధాలు తలెత్తాయని, వారు నిట్టనిలువుగా చీలిపోయారని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు.

### గందరగోళ ప్రకటనలు

చర్చల విషయంలో అమెరికా నుంచి గందరగోళపర్చే ప్రకటనలు వస్తున్నాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం చర్చల నిమిత్తం ఇస్లామాబాద్ బయలుదేరిందని ఒకసారి, పర్యటన వాయిదా పడిందని మరోసారి ప్రకటనలు వెలువడ్డాయి. కాల్పుల విరమణ ఒప్పందం గడువును పొడిగించే ప్రశ్నే లేదని, చర్చలకు ఇరాన్ రాకుంటే మున్నెన్నడూ లేని విధంగా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్‌ను ట్రంప్ సీఎన్‌బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో హెచ్చరించారు.

### ఇరాన్ ఓకే అంటే.. వాన్స్ బృందం రెడీ

రెండో విడత చర్చలకు తాము హాజరు కావాలంటే హార్ముజ్ జలసంధి దిగ్బంధాన్ని అమెరికా ఎత్తివేయాలని ఇరాన్ పట్టుపట్టింది. అయితే ఇందుకు అమెరికా అంగీకరించ లేదు. తుది ఒప్పందం కుదిరే వరకూ జలసంధిని తెరవబోమని స్పష్టం చేసింది. చర్చలకు ఇరాన్ సుముఖత చూపితే వాన్స్ బృందం త్వరలోనే ఇస్లామాబాద్ వెళుతుందని అధికారులు చెప్పారు. జలసంధిని మూస ి వేసినంత కాలం అమెరికా, ఇరాన్...రెండు దేశాలు నష్టపోతా యని కొందరు అధికారులు తెలిపారు. కాబట్టి త్వరగా ఓ పరిష్కారం సాధించాల్సిన అవసరం ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు. చర్చలకు రావాల్సిం దిగా ఇరాన్‌కు నచ్చచెప్పిన పాక్ నేతలు...అదే సమయంలో కాల్పుల విరమణను పొడిగించాలని ట్రంప్‌ను కోరారు.

### కాలయాపన కోసమే : ఇరాన్

కాల్పుల విరమణ ఒప్పందాన్ని కొనసాగించాలన్న ట్రంప్ నిర్ణయం 'కాలయాపనకు జరిపిన కుట్ర' అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘలీబఫ్ వ్యాఖ్యానించారు. ఆకస్మిక దాడులు జరపడమే దీని ఉద్దేశమని విమర్శించారు. ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనానికి, బాంబు దాడులకు మధ్య తేడా ఏమీ లేదని చెప్పారు. దీనికి సైనిక పరంగానే సమాధానం ఇస్తామని తెలిపారు. కాల్పుల విరమణకు అర్థమేలేదని అంటూ పరాజయం పొందుతున్న పక్షం నిబంధనలను ఎలా నిర్దేశిస్తుందని ప్రశ్నించారు.

### టెహ్రాన్‌పై ఒత్తిడి పెంచుతూనే...

ఇరాన్ ఓడరేవుల దిగ్బంధం కొనసాగుతుందని, తమ సైన్యం సంసిద్ధంగా ఉన్నదని చెప్పడం ద్వారా టెహ్రాన్‌పై ఒత్తిడిని పెంచేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. కాల్పుల విరమణ ఒప్పందం పొడిగింపుపై ట్రంప్ ప్రకటన వెలువడడానికి కొన్ని గంటల ముందు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో ఓ పోస్ట్ పెడుతూ తమ ఓడరేవులను దిగ్బంధించడం యుద్ధ చర్యేనని, అది కాల్పుల విరమణను ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం, సిబ్బందిని నిర్బంధించడం వంటి చర్యలు ఉద్రిక్తతలను పెంచుతాయని అంటూ తన ప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో, ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో ఇరాన్‌కు తెలుసునని అన్నారు.

### నిరసనకారులను ఉరి తీయడం లేదు..ట్రంప్ తప్పుదోవ పట్టిస్తున్నారు : ఇరాన్

అరెస్ట్ చేసిన ఎనిమిది మంది మహిళా నిరసనకారులను ఇరాన్ ఉరి తీయబోతోందంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను టెహ్రాన్ న్యాయ వ్యవస్థ తోసిపుచ్చింది. ఈ ఏడాది జనవరిలో అరెస్ట్ చేసిన ఓ మహిళకు ఉరిశిక్ష విధించారని, మరో మహిళ ఉరిశిక్ష విధించదగిన ఆరోపణలు ఎదుర్కొంటోందని, ఆమెను కూడా ఉరి తీస్తారని కొన్ని హక్కుల గ్రూపులు చేస్తున్న వాదనలను కూడా ఖండించింది. తప్పుడు వార్త ద్వారా ట్రంప్ మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇరాన్ న్యాయ వ్యవస్థ అధికారిక వెబ్‌సైట్ విమర్శించింది.

## బంగ్లాదేశ్ కంటే భారత్ వెనుకంజ

(మొదటి పేజీ తరువాయి)

పౌరుడి ఆర్థిక స్థితిగతులు, భారత పౌరుడి కంటే మెరుగ్గా ఉన్నాయని ఈ గణాంకాలు చెబుతున్నాయి. గతంలో 2023, 2024లలో కూడా భారత్ కంటే బంగ్లాదేశ్ ముందంజలో ఉంది. తిరిగి 2025లో భారత్ స్వల్పంగా పుంజుకున్నట్టు కనిపించినా.. 2026 నాటికి మళ్ళీ వెనుకబడిపోవడం దేశ ఆర్థిక వ్యవస్థలోని లోపాలను వేలెత్తి చూపుతోంది. 2025లో భారత తలసరి ఆదాయం 2,675 డాలర్లుగా ఉండగా. బంగ్లాదేశ్‌లో 2,635 డాలర్లుగా నమోదయ్యింది. ఒక దేశ మొత్తం ఆర్థిక ఉత్పత్తిని ఆ దేశ జనాభాతో భాగించడం ద్వారా లెక్కించే ఈ తలసరి జీడీపీ సగటున ఒక వ్యక్తి ఆర్థిక స్థితిగతులను ప్రతిబింబిస్తుంది. ఐఎంఎఫ్ రిపోర్ట్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాల సగటు తలసరి జీడీపీ సుమారు 7,500 డాలర్లుగా ఉండగా, ప్రపంచ సగటు 15,600 డాలర్లుగా ఉంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం అంతర్జాతీయ ఆర్థిక వద్ధికి ప్రతిబంధకంగా మారిందని ఐఎంఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచ ఆర్థిక వృద్ధి రేటు 2026లో 3.1 శాతం, 2027లో 3.2 శాతంగా ఉండవచ్చని ఈ నివేదిక అంచనా వేసింది.

### సామాన్యుడికి అందని ఫలాలు..

ప్రభుత్వ వర్గాలు భారత్‌ను విశ్వగురువుగా, ఆర్థిక శక్తిగా అభివర్ణిస్తున్నప్పటికీ ఆ వృద్ధి తాలూకు ఫలాలు సామాన్యుడికి అందడం లేదనే విమర్శలకు ఈ నివేదిక బలాన్నిస్తోంది. మొత్తం జీడీపీ పరంగా భారత్ 4.1 లక్షల కోట్ల డాలర్లను (4100 బిలియన్లు) కలిగి ఉండగా.. బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థ 510 బిలియన్ డాలర్లుగా ఉంది. బంగ్లాదేశ్ కంటే భారత్ చాలా పెద్ద దేశమే అయినప్పటికీ జనాభా ప్రాతిపదికన చూస్తే భారతీయుల తలసరి ఆదాయం కునారిల్లుతోంది. ఇది దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను, సామాన్య ప్రజల కొనుగోలు శక్తి, ఆదాయాలు క్రమంగా తగ్గుతున్న తీరుకు అద్దం పడుతోంది.

### అవరోధాలు..

ఒకవైపు పశ్చిమాసియా యుద్ధ మేఘాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతుంటే.. దేశీయంగా తలసరి ఆదాయం తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. 2027 నాటికి భారత్ మళ్ళీ బంగ్లాదేశ్‌ను దాటుతుందని ఐఎంఎఫ్ అంచనా వేసినప్పటికీ.. ప్రస్తుతం నెలకొన్న ఈ తలసరి వెనుకబాటుతనం మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై, ప్రచారాలపై విస్మయాన్ని కలిగిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆర్భాటపు అంకెలు కాకుండా, సామాన్యుడి జేబు నిండేలా ఆదాయ వనరులను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచిస్తున్నారు.

## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని జూబ్లీహిల్స్‌లోని స్వగృహానికి తీసుకువచ్చారు. గురువారం మధ్యాహ్నం నాలుగు గంటలకు పంజాగుట్ట హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. నాదెండ్ల భాస్కరరావు మృతిపై పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం ప్రకటించారు.

### నాదెండ్ల ప్రస్థానం

గుంటూరులో 1935 జూన్ 23న జన్మించిన నాదెండ్ల భాస్కరరావు హైదరాబాద్‌లోని వివేకవర్ధిని కాలేజీలో బీఏ చదివారు. ఆపై న్యాయశాస్త్రం చదివారు. రాజకీయ రంగంలో విశేష సేవలందించారు. 1978లో విజయవాడ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం తెలుగుదేశం పార్టీ స్థాపనలో ఎన్టీఆర్‌తో కలిసి కీలక పాత్ర పోషించారు. 1983లో గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. ఎన్టీఆర్ హయాంలో భాస్కరరావు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు. అయితే, ఎన్టీఆర్ అమెరికాలో చికిత్స పొందుతున్న సమయంలో కాంగ్రెస్ మద్దతుతో ఆయన ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. 1984 ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు 31 రోజులపాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర చరిత్రలో అత్యల్ప కాలం పదవిలో కొనసాగిన ముఖ్యమంత్రిగా ఆయన పేరు నిలిచింది. తెలుగుదేశం పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యాక ఆయన ప్రజాస్వామిక తెలుగుదేశం పార్టీ పెట్టారు. కానీ ఎన్నికల్లో ఓడిపోయారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరి 1989లో తెనాలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

తర్వాత 1998లో ఖమ్మం నుంచి లోక్‌సభకు ఎంపీగా ఎన్నికయ్యారు. చెన్నారెడ్డి, అంజయ్య మంత్రివర్గంలో కూడా ఆయన మంత్రిగా పనిచేశారు. 2019లో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. నాదెండ్ల భాస్కరరావు వారసుడిగా కుమారుడు నాదెండ్ల మనోహర్ రాజకీయ రంగంలో కొనసాగుతున్నారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిసి అసెంబ్లీ స్పీకర్‌గా సేవలందించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కొనసాగుతున్నారు.

### నాదేండ్ల భాస్కర్‌రావు మరణం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్‌రావు మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శాసన సభ్యులుగా, మంత్రిగా, ఎంపీగా సుదీర్ఘరాజకీయ జీవితంలో వారి అనేక ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ దుఖ:సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనో దైర్యంకల్పించాలని, బాస్కర్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని సానుభూతి తెలియజేశారు.

### చిన్నారెడ్డి సంతాపం

మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్‌రావు మరణం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. బాస్కర్‌రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. భాస్కర్‌రావుతో ఉన్న అనుబంధాన్ని చిన్నారెడ్డి గుర్తు చేసుకున్నారు.

## సత్తార్‌ను పరామర్శించిన తులసి రెడ్డి



**వేంపల్లె సూర్య వాస్తవం:** వేంపల్లి కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, డ్రైవర్ అయిన సత్తార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని మంగళవారం వేంపల్లిలోని తన ఇంటికి వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, వినయ్ బుధవారం వేంపల్లి లో సత్తార్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

### 45 డిగ్రీల ఎండలో అడ్మిషన్ల వేట..

## టీచర్ల పట్ల ప్రైవేట్ స్కూళ్ల అమానుషం: పీడీఎస్‌యూ ధ్వజం




**ఉరవకొండ - సూర్య వాస్తవం:** ఉరవకొండలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల తీరుపై పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్ చేసిన ఆరోపణలు తీవ్రంగా పరిగనించాలి తీవ్రమైన ఎండలు (45 డిగ్రీల వేడి) ఉన్నప్పటికీ, విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రైవేట్ టీచర్లను అడ్మిషన్ల ప్రచారం కోసం వీధుల్లోకి పంపుతున్నారు. ఈ ప్రచారం కోసం టీచర్లకు కేవలం సగం జీతం మాత్రమే ఇస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆరోపించారు. అడ్మిషన్ల ప్రచారానికి రాకపోతే జీతం నిలిపివేస్తామని, అలాగే వచ్చే విద్యా సంవత్సరంలో ఉద్యోగం నుంచి తొలగిస్తామని యాజమాన్యాలు టీచర్లను భయపెడుతున్నట్లు ప్రసాద్ తెలిపారు."ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు లాభార్జనే ధ్యేయంగా పెట్టుకుని, టీచర్ల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి."

### ప్రజా సమస్యల పరిష్కారం కోసం

## ఎల్లప్పుడూ కృషి చేస్తా

**పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన బీటెక్ రవి**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి . ఈ సందర్భంగా ప్రజల నుండి పలు సమస్యలను స్వీకరించడం జరిగింది. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం" అని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు విని సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకునేలా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అద్దెకు పోలీస్ కాంప్లెక్స్ లోని పాత భవనం....

### ఆసక్తికల వారు ఈనెల 27 వ తేదీలోపు

### వివరాలు పంపాలని సూచన

### జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం పోలీస్ కాంప్లెక్స్ లోని విస్తీర్ణం 70ఇ120 అడుగుల కల పాత భవనం (పాత పి.సి.ఆర్) అద్దెకు ఇవ్వబడునని తెలియజేసారు. ఆసక్తికల వారు ఈనెల 27 వ తేదీలోపు నిర్వహించతలపెట్టిన వ్యాపారం వివరాలు, అడ్వాన్స్ రుసుము, అద్దె మరియు రవారి యొక్క అడ్రస్, తదితర వివరాలు అనంతపురం అడిషనల్ సూపర్డెంట్ అఫ్ పోలీస్ (ఏ.ఆర్ ) ఆఫీస్ జిల్లా పోలీస్ కార్యాలయంకు పంపాలని ఆయన తెలియజేశారు.

### వైసిపి పార్టీ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుంది

# ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తా

## రానున్న రోజులు మంచి రోజులు వస్తున్నాయి

## అడుగడుగునా వైయస్ జగన్ కి ఘన స్వాగతం





**పులివెందుల సూర్య వాస్తవం:** వైసిపి పార్టీ ప్రతి కార్యకర్తకు నాయకునికి అండగా నిలుస్తుందని రానున్న రోజులు మంచి రోజులు మనకు వస్తున్నాయని ప్రతి సమస్యను పరిష్కారం చూపుతానని భరోసా కల్పించగా,వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో అడుగడుగునా నీరాజనం పలికారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందులలో లింగాల మండలంలో పర్యటించారు. ఈ కార్యక్రమం లో భాగంగా బుధవారం ఇప్పట్ల శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్ జగన్, అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఇదిలా ఉండగా కడప-పార్నపల్లి రహదారి పై రాజారెడ్డి కాలనీకి చెందిన ప్రజలు జగన్ ను కలిసి తమ సమస్యలను వివరించారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా తమ ఇళ్లను కోల్పోతున్నామని, సరైన పరిహారం అందడం లేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న వైయస్ జగన్, న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అన్యాయం జరగనివ్వమని, వారి పక్షాన ఎప్పుడూ నిలబడతామని స్పష్టం చేశారు.

పులివెందుల పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన ఆయన, ప్రజల సమస్యలు, అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ఇటీవల వివాహం చేసుకున్న వైయస్ఆర్సీపీ నాయకుడు దివంగత పుల్లారెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి - అమృత రెడ్డి దంపతులను జగన్ ఆశీర్వదించారు. అలాగే అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు వెంకటరామిరెడ్డి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా పలకరించారు. పులివెందుల పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన ఆయన, ప్రజల సమస్యలు, అభిప్రాయాలను స్వయం గా తెలుసుకున్నారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ఇటీవల వివా హం చేసుకున్న వైయస్ఆర్సీపీ నాయకుడు దివంగత పుల్లారెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి -- అమృత రెడ్డి దంపతులను జగన్ ఆశీర్వదించారు. అలాగే అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు వెంకటరామి రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు, లింగాల మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదంలో కాలు కోల్పోయిన వ్యక్తికి

## ఆర్థిక సాయం అందించిన ఫెమినిని హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్



**శింగనమల - సూర్య వాస్తవం:** ఫెమినిని హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ (స్త్రీ సహాయక చేతులు ట్రస్ట్) మానవతా సేవలో భాగంగా ఓ గొప్ప కార్యక్రమం చేపట్టినారు. ఈ ట్రస్ట్ ద్వారా, ఆ సంస్థకు చెందిన సభ్యురాలు, అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ అయిన శ్రీమతి భూమా నాగ రాగిణి సహకారంతో ఒక నిరుపేద వ్యక్తికి ఆర్థిక సహాయం అందించబడింది. ఈ సహాయం అందించడానికి ప్రధాన కారణం బీజేపీ శింగనమల నియోజకవర్గం ఎక్స్ కో కన్వీనర్ అయిన కుందూ శ్రీనివాసుల రెడ్డి, వారి సహచరులైన లొమాడ రాము మరియు మూల వెంకట సుబ్బయ్య నాయకులు తెలిపిన వివరాల ప్రకారం గార్ల దిన్నె మండలం, పాపినేపాలెం గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ కి గత నాలుగు నెలల క్రితం ఓ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో వారి ఒక కాలి భాగం తీవ్రంగా దెబ్బతినడంతో వైద్యులు ఆ కాలును తీసివేయవలసి వచ్చింది. దీంతో బోయ వెంకటేష్ శారీరకంగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ విషయాన్ని భూమా నాగరాగిని దృష్టికి తీసుకెళ్లారు ఈ పరిస్థితిని గుర్తించిన ఫెమినిని హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ మరియు భూమా నాగ రాగిణి వెంటనే స్పందించి, బాధితుడు బోయ వెంకటేష్ కి ?10,000 (పదివేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయం వారి వైద్యం, కృత్రిమ అవయవం (జాబితి కాలు) లేదా ఇతర ప్రాథమిక అవసరాలకు ఉపయోగపడేలా అందించబడింది. ఈ సందర్భంగా భూమా నాగ రాగిణి మాట్లాడుతూ, "మా ట్రస్ట్ ఎప్పుడూ నిజమైన సహాయం అవసరమైన వారి కోసం పనిచేస్తుంది. బోయ వెంకటేష్ బాధను తీవ్రంగా పరిగణలోకి తీసుకున్నాం. ఇంకా ఎంత మందికి సాయం చేయగలిగితే అంత మందికి మా ట్రస్ట్ ద్వారా సహాయం చేస్తాం" అని తెలిపారు. ఈ మానవతా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు తిరునగరి అంజనేయ స్వామి, సింగనమల బిజెపి ఎక్స్ కో కన్వీనర్ కుందు శ్రీనివాసరెడ్డి, లోమాడ రాము, మూల వెంకటసుబ్బయ్య, విష్ణు వర్ధన్ రెడ్డి మరియు పలువురు కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్థులు కూడా ట్రస్ట్ కృషిని ప్రశంసించారు. ఈ సహాయం నిజ జీవితంలో మానవత్వానికి, సామాజిక బాధ్యతకు ఓ మంచి ఉదాహరణగా నిలుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు

# వైభవంగా మహా పూజ కళ్యాణ మహోత్సవం





**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:**
శ్రీ గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మహా పూజ మరియు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి బ్రహ్మంగారి దేవస్థానం మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వేంకటాద్రి స్వామి, జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతులు శ్రీ శివ కుమారస్వాముల వారు, దత్తాత్రేయ స్వామి,మహా పూజ, కళ్యాణ మహోత్సవం పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నదాన సత్రంలో అందరికీ అన్నదానికి ఉభయదాతలు పూజ శివయ్య యాదవ్ దంప తులు నిర్వహించారు. రాత్రి 8 గంటల నుండి శ్రీ గోవింద మాంబ సమేత జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి గ్రామోత్సవం నిర్వహించారు.

రాత్రికి అల్పాహారం దాతలు గొడ్లవీటి సుబ్రమణ్యం దంపతులు ఏర్పాటు చేశారు. కావున బ్రహ్మంగారి దీక్షపరులు అందరూ పాల్గొన్నారు.



### పండుగ వాతావరణం లో

# పదవీ విరమణ కార్యక్రమం

### విద్యాభివృద్ధికి వెంకటనాయుడు సేవలు, వెలకట్టలేనివి

**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల మండలం అచ్చువెల్లి గ్రామం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంబూరి వెంకట నాయుడు పదవీ విరమణ సందర్బంగా సి. రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత లో పాఠశాల ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర, మధుసూదన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖదికారి -2 ఎస్. రామానాయుడు , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు ఎమ్ ఈ ఓ మాట్లాడుతూ వెంకట నాయుడు గణితం ఉపాధ్యాయుడుగా, ఎమ్ ఆర్ పి గా తన ఉద్యోగ జీవితం లో 37 సంవత్సరం లపాటు సుధీర్ఘ ప్రయాణం చేసి విద్యార్థుల చైతన్యమునకు ఎనలేని కృషి చేసి అంకిత భావంతో సేవాలందిస్తూ వివాదరహితుడిగా పేరొందాడని చెప్పారు ఇంకా సింహాద్రిపురం, లింగాల మండల విద్యాశాఖధికారులు శ్రీమతి శారదదేవి, రామకృష్ణయ్య, విశ్వనాధరెడ్డి,వెంకట నాయుడు విద్యాభివృద్ధికి చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉపాధ్యాయులు సజ్జల రమణారెడ్డి బండి సుధాకర్ రెడ్డి నారాయణ స్వామి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి,ఏ సి గంగిరెడ్డి ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, మహేశ్వర రెడ్డి దాదాపీర్ లు కూడా వెంకటనాయుడు గురించి మాట్లాడారు. చివర గా పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, సూర్యుడు నాయక్, మధుసూదన్ రెడ్డి, నాగరాజు నాయక్, వల్లి సాహెబ్ శ్రీనివాసులు బాలయ్య, జార్జ్, సరోజవాణి, విజయలక్ష్మి,, మరియు విద్యార్థుల బృందం వెంకటనాయుడు దంపతులను ఘనంగా సన్మానం చేశారు.

## ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు!

### ఏపీ సగర రాష్ట్ర డైరెక్టర్ ఎల్వి. ప్రసాద్



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** రాష్ట్ర వ్యాప్తంగా గురువారం శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సగర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్వి. ప్రసాద్ తెలిపారు. బుధవారం పత్తికొండ పట్టణంలోని ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ మరియు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి లను శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలకు రావాలని డైరెక్టర్ ఎల్వి. ప్రసాద్, పత్తికొండ సగర/ఉప్పర సంఘం సభ్యులతో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భువి నుండి దివికి గంగను తీసుకువచ్చిన మహర్షి శ్రీ భగీరథ మహర్షి అని, అలాంటి గొప్ప మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని సగరులు/ ఉప్పరులు ఏకమై శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఉప్పర సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎస్. యు.వెంకటేశ్వర్లు, యు.బాలప్ప, గౌరవ అధ్యక్షులు టీచర్ నరసింహమూర్తి, ట్రెజరర్ నరసింహమూర్తి, సభ్యులు తిమ్మప్ప, రవి, నాగరాజు, హరీష్, ప్రసాద్, నాగేష్, వీరాంజనేయులు, పెద్దయ్య, తిమ్మప్ప, నాగేష్, నాగరాజు, మల్లి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలలో గౌతమ్ కుమార్ జనసేనాని

## సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రత్యేక పూజలు



**ఉరవకొండ: సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కలియుగ దైవం శ్రీవారి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని, తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గౌతమ్ కుమార్ ప్రార్థించారు.? తిరుమల దర్శనానంతరం, జపాలిలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో కూడా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ కుమార్ తో పాటు జనసేన నాయకులు మణికుమార్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.?ప్రజల కోసం నిరంతరం శ్రమించే మన నాయకుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని, రెట్టింపు ఉత్సాహంతో ప్రజల ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. అలాగే మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

### ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు



### సామాజిక ఆరోగ్య అధికారి వెంకటరత్నం

**వేంపల్లె సూర్య వాస్తవం:** వేంపల్లి పంచాయతీలోని తాళ్లపల్లి జడ్పీ హైస్కూల్ లో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జడ్పీ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో భాగంగా సామాజిక ఆరోగ్య అధికారి వెంకటరత్నం మాట్లాడుతూ ఇప్పుడు మనం సాధించగలం ఇప్పుడు మనం సాధించాలి, అనే విధానంతో మలేరియా నిర్మూలనే ధ్యేయంగా దోమల పుట్టకుండా దోమల కొట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. దోమలు పుట్టకుండా గుడ్లు లార్వా దర్శలోనే దోమలను నిర్మూలించే విధానాన్ని వివరించారు. ప్రజలు నుండి కాపాడుకునేందుకు దంతర్లు వంటి వాడాలని హెచ్చరించారు. జ్వరం వచ్చినప్పుడు రక్త పరీక్ష మరియు వరం నిర్ధారణ పరీక్ష చేయించి తగు చికిత్స చేసుకోవడం ముఖ్యం అని తెలియజేశారు.

### మహిళల భద్రతపై రాజీ లేదు

# నేరస్తులకు కఠిన హెచ్చరిక



### మెగా కౌన్సెలింగ్ పరివర్తన సదస్సు'తో

## నిందితుల్లో మార్పు దిశగా అడుగు

---

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

### జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు. మహిళలకు భద్రమైన, సురక్షితమైన సమాజ నిర్మాణం అందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం మదనపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో "మెగా కౌన్సెలింగ్ - పోలీసు పరివర్తన సదస్సు" ఘనంగా నిర్వహించారు. మహిళలపై నేరాలకు పాల్పడి జైలు శిక్ష అనుభవించి విడుదలైన నిందితుల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ హాజరై నిందితులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... క్షణికావేశం, చెడు అలవాట్లు, వ్యసనాల కారణంగా చేసే తప్పులు జీవితాలను చీకటిలోకి నెట్టేస్తాయని హెచ్చరించారు. అలాంటి తప్పుల వల్ల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని, సమాజంలో గౌరవం కోల్పోతారని పేర్కొన్నారు. గతాన్ని వదిలి, బాధ్యతాయుతమైన పౌరులుగా కొత్త జీవితం ప్రారంభించాలని సూచించారు. మహిళలపై వేధింపులు, సోషల్ మీడియాలో అవమానకర పోస్టులు, ఫోటో మార్ఫింగ్, మోసాలు వంటి చర్యలపై కఠిన నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలపై నేరాలను పూర్తిగా నిర్మూలించే దిశగా జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు.

**జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ...** మహిళల భద్రత పోలీస్ శాఖకు అత్యున్నత ప్రాధాన్యత అని తెలిపారు. అత్యాచారాలు, హత్యలు, బాలలపై అఘాయిత్యాలు, వేధింపులు, కట్నం వేధింపులు వంటి కేసుల్లో పాల్గొన్న నిందితులందరినీ ఒకేచోట చేర్చి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. జైలు నుంచి విడుదలైన వారి కదలికలపై, రౌడీ షీటర్లపై 24/7 పర్యవేక్షణ కొనసాగుతోంద ్న్నారు. సచివాలయ పోలీసులు, 'శక్తి' బృందాల ద్వారా 360 డిగ్రీల నిఘా ఉంచుతున్నామని వెల్లడించారు. మళ్లీ నేరాల కు పాల్పడితే 'పీడీ యాక్ట్' వంటి కఠిన చట్టా లు అమలు చేస్తామని గట్టిగా హెచ్చరించారు.

**తగ్గిన నేరాలు పెరిగిన శిక్షలు**

అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం. వెంకటాద్రి మాట్లాడుతూ... పోలీసుల కఠిన చర్యల ఫలితంగా జిల్లాలో మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. 2023లో 636 కేసులు నమోదు కాగా, 2025లో అవి 579కు తగ్గినట్లు వెల్లడించారు. గత రెండు సంవత్సరాల్లో 19 కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు సహా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ జి. శంకర మల్లయ్య ఆధ్వర్యంలో నిందితులందరూ "మహిళలను గౌరవంగా చూసుకుంటాం"అంటూ ప్రతిజ్ఞ చేశారు. తాము పూర్తిగా మారుతామని, ఇతరులను కూడా నేరాల నుంచి దూరం పెట్టేందుకు అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ బి. పావని, పోలీసు శాఖ సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో

# కార్పొరేట్ తరహాలో 'గ్రాడ్యుయేషన్ డే

### సొంత ఖర్చులతో వేడుకలు నిర్వహించిన ఉపాధ్యాయులు

### ప్రతిభావంతులకు నగదు బహుమతులు పంపిణీ చేసిన హెచ్ఎం





**పులివెందుల సూర్య వాస్తవం:** స్థానిక రమణప్ప సత్రం నందలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం 5వ తరగతి విద్యార్థులకు 'గ్రాడ్యుయేషన్ డే' మరియు వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సాధారణంగా ప్రైవేట్ పాఠశాలలకు మాత్రమే పరిమితమయ్యే ఈ సంస్కృతిని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు.

5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు తోటి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల ఎంఈఓ-1 చంద్రశేఖర్ రావు, ఎంఈఓ-2 ం ా వ ా న ా య ్ ు ు డ ్ ు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని ఉపాధ్యాయుల చొరవతో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వద్ది వరలక్ష్మి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'టాలెంట్ టెస్ట్' నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు తన సొంత నిధులతో ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున మొత్తం రూ. 7,500 నగదు బహుమతులను అందజేశారు. అలాగే ఎస్ఏ-2 (ఎస్ ఏ-2) పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన వారికి,అత్యధిక హాజరు శాతం ఉన్న పిల్లలకు ఆయా తరగతి ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.పాఠశాల పురోగతి పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు, నృత్యాలు, పాటలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సూర్యనారా యణ రెడ్డి,సుమాంజలి,శిరీష, ఫారీదా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చివరగా హెచ్ఎం వరలక్ష్మి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## పామిడి కి 24న భక్త తుకారాం గురు పరంపర స్వామి రాక

**పామిడి -సూర్య వాస్తవం:** పామిడి పట్టణానికి పట్టణానికి మహారాష్ట్ర రాష్ట్రం పండరీపురం భక్త తుకారాం గురుపరంపర చైతన్య సద్గురు గోపాల్ వాస్కార్ మహారాజ్ ఈనెల 24వతేది శుక్రవారం విచ్చేస్తారు. అయన ఆరు రోజుల పాటు భావసారా క్షత్రియ సమాజ్ సభ్యులను, భక్తులకు, అనుగ్రహ భాషణ చేస్తారు . పాండురంగస్వామి భక్తుడు జ్ఞానదేవ్ మహారాజ్ విరచిత జ్ఞానేశ్వరి (మరాఠ భగవద్గీత )పారాయణ సప్తాహం పెద్ద విటోభ దేవాలయం లో నిర్వహిస్తారు.రోజు కీర్తనలు, ప్రవచనాలు, భజనలు కొనసాగిస్తారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి నిర్వాహకులు అన్నప్రసాద వినియోగం గావిస్తారు.

## చంద్రబాబు పాలనలో

# రాష్ట్రం అప్పుల కుప్ప

## కాగ్ అక్షింతలతోనైనా కళ్ళు తెరవాలి

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**వేంపల్లె సూర్య వాస్తవం:** చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయిందని,రుణాంధ్రప్రదేశ్ అయిందని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి నిప్పులు చెరిగారు. బుధవారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత వైకాపా పాలనలో 60 నెలల్లో 3,32, 000 కోట్ల రూపాయలు అప్పు చేయగా, ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం 22 నెలల్లోనే మూడు లక్షల 56వేల 655 కోట్ల రూపాయలు అప్పు చేసిందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలు 1,98,564 కోట్ల రూపాయలు కాగా, కార్పొరేషన్ గ్యారెంటీ ల ద్వారా ఒక్క లక్ష పదివేల 704 కోట్ల రూపాయలు కాగా, రాజధాని పేరుతో 47 వేల 387 కోట్ల రూపాయలు చంద్రబాబు ప్రభుత్వం అప్పు చేసిందని తులసిరెడ్డి వివరించారు. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్న సామెతను చంద్రబాబు ప్రభుత్వం గుర్తు చేస్తుందన్నారు.గత వైకాపా ప్రభుత్వం శక్తికి మించి అప్పులు చేసిందని విమర్శించిన చంద్రబాబు ప్రస్తుతం అంతకుమించి అప్పులు చేయడం గర్హనీయం అన్నారు. కాగ్ అక్షింతలతోనైనా చంద్రబాబు ప్రభుత్వం కళ్ళు తెరవాలని తులసి రెడ్డి హితవు పలికారు. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాగ్ ఇచ్చిన నివేదికను గత మార్చి ఆరో తారీఖున అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని, రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వం లేదని, రాష్ట్ర భవిష్యత్తు అంధకారమని,గడ్డు కాలమని నివేదికలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. 2024 -25 ఆర్థిక సంవత్సరం లో అప్పులకు సంబంధించి బడ్జెట్ అంచనాలు 68743 కోట్లు కాగా సంవత్సరం చివరి నాటికి ప్రత్యక్ష అప్పులు 81 వేల 71 కోట్లు అయ్యాయి. అనగా 16 శాతం పెరిగాయి. అదే సమయంలో మూలధన వ్యయం లో 50 శాతం తగ్గింది. బడ్జెట్ అంచనా రు 32,713 కోట్లు కాగా వాస్తవంగా ఖర్చు చేసింది కేవలం 16,141 కోట్ల రూపాయలు మాత్రమే. కేంద్రం నుంచి గ్రాంట్ తెచ్చుకోవడంలో కూడా చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. 2024 -25 సంవత్సరానికి సంబంధించి రు 30,333 కోట్లు వస్తుందని అంచనా వేయగా కేవలంరు 20188 కోట్లు మాత్రమే కేంద్రం నుండి రాష్ట్రానికి వచ్చింది. అనగా 10145 కోట్ల రూపాయలు తగ్గింది. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో చంద్రబాబు



ప్రభుత్వం 365 రోజులకు గాను 357 రోజులు రిజర్వ్ బ్యాంకు దగ్గరికి దేహి అంటూ చేబదుళ్లకు పోయింది. ఇప్పటికైనా అప్పుచేసి పప్పుకూడు తినడం మానుకొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయొద్దని తులసి రెడ్డి చంద్రబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మహిళలు శక్తివంతంగా ఉంటేనే

# దేశం బాగుంటుంది

## సైబర్ నేరాలపై దూరంగా ఉండాలి

పులివెందుల డిఎస్పీ మురళి నాయక్

**వేంపల్లె సూర్య వాస్తవం:** మహిళలు శక్తి వంతంగా ఉంటేనే దేశం బాగుంటుందని అందుకోసమే పోలీస్ శాఖ మహిళాల భద్రత కోసం పాటు పడుతున్నదని పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ పేర్కొన్నారు. కడప పోలీస్ ఆధ్వర్యంలో మహిళ భద్రతపై బుధవారం స్థానిక ఎంఎంఆర్ కళ్యాణమండపంలో మహిళాలకు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహిళాలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని కోరారు. బాలికలకు ఇన్ స్టా గ్రాం ను నమ్మరాదని చెప్పారు. మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, బాలికలపై నేరాలు వంటి సంఘటనలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీసు సహాయం తీసుకోవాలని సూచించారు. మహిళల రక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు. ప్రాథమిక దశలో బాలికలు తప్పు చేస్తే జీవితం నాశనం అవుతుందని చెప్పారు. సిఐ నర్సింహులు మాట్లాడుతూ అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని చెప్పారు. అలాగే అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని తెలిపారు. పాఠశాలలకు వెళ్లేటప్పుడు అబ్బాయిలు వేధింపులకు గురి చేస్తే వెంటనే



తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాలికలు వారి హద్దులో ఉండాలని కోరారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లుకు వెంటనే ఫోన్ చేయాలని కోరారు. మహిళల భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని కోరారు. సోషల్ మీడియాను నమ్మరాదని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐలు తిరుపాల్ నాయక్, తాయార్ హుస్సేన్, శ్రీనువాసరావు, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మా, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, వెలుగు ఎపిఎం వెంకటేశ్వర్లు, శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

## పహల్గామ ఘటనలో మరణించిన వారికి

# నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం :** పత్తికొండ పట్టణంలోని



స్థానిక నాలుగు స్తంభాల కూడలి వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కరణం నరేష్ ఆధ్వర్యంలో గత ఏడాది ఏప్రిల్ 22వ తేదీ జరిగిన దురదృష్టకర ఘటన పహల్గామలో ఉగ్రదాడి ఘటనలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన బిజెపి నాయకులు.ఈ సందర్భంగా నాయకులు గోవర్ధన్ నాయుడు, బ్రహ్మయ్యలు మాట్లాడుతూ పర్యాటక ప్రదేశమైన అనునిత్యం పర్యాటకులతో ఆహ్లాదకరంగా ఉండే పహెల్గామలో ఊహించని విధంగా గత సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీన ఉగ్రవాదులు ఒక్కొక్కరిని కాల్చి చంపిన దురదృష్టకర ఘటన ఇప్పటికీ మన కళ్ళ ముందుందని, వారి కుటుంబాల కళ్ళ ముందే జరిగిన అమానుషమైన ఘటనను చూసి దిగ్భ్రాంతికి గురై వారు అనుభవిస్తున్న బాధ వర్ణనాతీతమని, ఇందుకు ప్రతీకారంగా మన భారత స్త్రీ గొప్పతనాన్ని మన స్త్రీ శక్తి దేవత మూర్తిగా ఉంటుందని మన దేశంలో ఉండే స్త్రీ నుదిటిపైన సింధూరాన్ని ఆపరేషన్ సింధూర్ గా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాదులకు రుచి చూపించి, ఉగ్రవాద స్థావరాలను తుది ముట్టించారని గుర్తు చేశారు. సంవత్సరం పూర్తయిన పహల్గామ ఉగ్రదాడి ఘటనకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దండి మల్లికార్జున, నాగేష్, రామాంజనేయులు, రవి, మాలేకర్ వీరేష్, భగవాన్ రావు,గోపాల్, శంకర్రావు, గోరంట్ల,చంద్ర, బృహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మన శక్తి మనభూమి వేడుకలు



**నంబుల పూలకుంట - సూర్య వాస్తవం:** ప్రపంచ దరితి దినోత్సవం సందర్భంగా మన శక్తి మనభూమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ధరతీ దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పాల్గొనడం జరిగింది., ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ముఖ్యంగా భూమి, నీటిని సంరక్షించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు., అధిక ఎరువులు, అధిక పురుగుమందులు వాడడం వల్ల నేల,నీరు మరియు వాయు కాలుష్యము ఏర్పడి ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని వాటిని అవసరమైనంతవరకు అవసరమైన మోతాదులో వాడవల్సిందిగా రైతులందరినీ కోరారు., ఈ కార్యక్రమంలో ఎన్ పి కుంట మండలం, గౌకన పల్లె గ్రామానికి చెందిన ఆదర్శ రైతు నాగ నరసింహులు నాయుడు టి సి జి ఎస్ 1694 అనే వేరుశనగ రకాన్ని ఆరు ఎకరాల్లో పండించి ఎకరాకు 50 బస్తాలు చొప్పున మొత్తం 300 బస్తాలు అధిక దిగుబడి సాధించి జిల్లా కలెక్టర్ వారిచే ఉత్తమ రైతు పురస్కారాన్ని ఈ కార్యక్రమంలో పుచ్చుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ రైతుని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య కదిరి డివిజన్ సహాయ సంచాలకులు సనావుల్లా , మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి రెడ్డి, ఎఫ్ ఈ ఎస్ సంస్థ సభ్యులైనటువంటి మనిసుధా ,పరమేశ్వర్ రెడ్డి రాఘువేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ల్లో బలవంతపు బదిలీలు ఆపండి : ఎస్ టి యు



**నంబుల పూలకుంట సూర్య వాస్తవం:** అధికారిక ప్రొసీడింగ్ లేకుండా కేజీబీవీ ల్లో పనిచేసే ఉపాధ్యాయులను బలవంతంగా బదిలీలు జరపడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామంజులు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచా లని జీతాలతో ఆర్థిక బాధ్యత లేక సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కొన్ని దశాబ్దా లుగా పోరాడుతున్న వీరి మొర ఆలకించే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. వారికి మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసి గౌరవప్రద మైన జీతాలను అందించాలని న్యాయస్థానాలు ఆదేశించిన పెడచెవిన పెడుతూ ఇప్పుడు ఉన్నఫలంగా బదిలీలు అంటే చాలీచాలని జీతాలతో సుదూర ప్రాంతాలకు వెళ్లి పనిచేయమనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే బలవంతపు బదిలీల డేటా సేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. పేద, వెనుకబడిన బాలికల విద్యాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న వారి శ్రమను గుర్తించి గౌరవప్రదమైన వేతనాలు మంజూరు చేయాలని, తక్షణం కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ అమలు చేసి హెచ్ఆర్ఏ అలవెన్స్ ను మంజూరు చేయాలని డిమాండ్. వారి న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించిన అనంతరం బదిలీల మార్గదర్శకాలు ఖరారు చేసి బదిలీలు చేయాలని అంతవరకు ఈ బలవంతపు బదిలీలను ఆపాలని డిమాండ్ చేశారు.

## తూగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదిన సేవ కార్యక్రమాలు

### అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**పులివెందుల సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంధుల ఆశ్రమం నందు ఘనంగా అన్నదాన కార్యక్రమం మధుసూదన్ రెడ్డి తండ్రి తూగుట్ల రామచంద్రారెడ్డి ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్వయంగా ఆశ్రమవాసులకు భోజనాలను వడ్డించారు.తన కుమారుడు ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.తమ అభిమాన నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రియాజ్,శివ,ఫయాజ్, శ్యామ్, నిఖిల్,అక్రమ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.?రాజకీయ రంగంలో చురుకైన పాత్ర పోషిస్తున్న మధుసూదన్ రెడ్డికి సోషల్ మీడియా వేదికగా మరియు వ్యక్తిగతంగా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### బెళుగుప్ప మండల అధ్యక్షుడు సుధీర్ అధ్యర్యంలో

## ఉపముఖ్యమంత్రి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** బెలుగుప్ప మండల కేంద్రంలోని శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని జనసేన బెళుగుప్ప మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు కాసంశెట్టి సుధీర్ మాట్లాడుతూ జనసేనాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆరోగ్య సమస్య కారణంగా ఆయనకు వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. పది రోజుల పాటు ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పడంతో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని వరసిద్ధి వినాయక దేవాలయంలో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. త్వరగా కోలుకొని అధికారిక కార్యక్రమాలలో పాల్గొనాలని, ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపే నాయకుడు పవన్ కళ్యాణ్ అని జనసైనికులు కొనియాడారు. ప్రజల సంక్షేమం గురించి ఎల్లవేళల ఆలోచించే వ్యక్తి ఆరోగ్యంతో ఉండాలని జనసైనికులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బెళుగుప్ప మండల అధ్యక్షులు కాసంశెట్టి సుధీర్, మండల ఉపాధ్యక్షులు జేన్నే మధు, నక్కలపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాల ఛైర్మన్ కమ్మర శేఖర్, నాయకులు రవి నాయక్, ఆంజనేయులు, కంబదురు కృష్ణ, నాని పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల

## సంతాపం తెలిపిన ఉరవకొండ జనసేన ఇంచార్జ్ గౌతమ్ కుమార్



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** న్యాయవాదిగా, రాజకీయవేత్తగా నాదెండ్ల భాస్కరరావు అందించిన సేవలు ఎంతో విలువైనవని, వారి మరణం రాజకీయ రంగానికి తీరని లోటని గౌతమ్ కుమార్ అన్నారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉరవకొండ జనసేన పార్టీ తరపున ఆయన సంపూర్ణ సానుభూతిని తెలియజేశారు. పితృవియోగం అనేది ఎవరూ భర్తీ చేయలేని లోటు. మన నాయకులు నాదెండ్ల మనోహర్ ఈ బాధ నుండి త్వరగా కోలుకోవాలని, వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ గౌతమ్ కుమార్ తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

### నాయుడుపేట పోలీస్ స్టేషన్‌కు కొత్త ఎస్సైగా శివశంకర్ బాధ్యతలు స్వీకారం

## దక్కిలి నుంచి బదిలీ - బ్రహ్మానాయుడు దక్కిలికి మార్పు



**నాయుడుపేట - సూర్య వాస్తవం:** నాయుడుపేట పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా శివశంకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు నాయుడుపేట ఎస్సైగా విధులు నిర్వహించిన బ్రహ్మానాయుడును దక్కిలి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయగా, అక్కడ ఎస్సైగా పనిచేస్తున్న శివశంకర్‌ను నాయుడుపేటకు బదిలీ చేశారు. బదిలీ ఉత్తర్వుల మేరకు శివశంకర్ నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. శాంతి భద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## అశ్రునయనాలతో వీడ్కోలు...

## బీసీ నేత నెలవల ప్రసాద్‌కు ఘన నివాళులు

### బీసీల గళం మౌనమైంది -- నియోజకవర్గానికి తీరని లోటు

### - ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ





**పెళ్లకూరు - సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కానూరు రాజుపాళెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నెలవల ప్రసాద్‌కు అశ్రునయనాలతో ఘన నివాళులు అర్పించారు. ఇటీవల అకాల మరణం చెందిన ఆయన ఉత్తరక్రియల కార్యక్రమం బుధవారం ఆయన స్వగృహంలో విషాద వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ హాజరై, ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. 1982లో జన్మించిన నెలవల ప్రసాద్, తక్కువ కాలంలోనే తన సేవా దృక్పథం, పార్టీ పట్ల నిబద్ధతతో యువ నాయకుడిగా ఎదిగి ప్రత్యేక గుర్తింపు పొందారు. బీసీల సమస్యలపై ఎప్పటికప్పుడు గళమెత్తి, వారి హక్కుల కోసం కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. నెలవల ప్రసాద్ అకాల మరణం తెలుగుదేశం పార్టీకి మాత్రమే కాకుండా సూళ్లూరుపేట నియోజకవర్గానికి తీరని లోటుగా నిలిచిందని పలువురు నేతలు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు ఆయనను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, మండల అధ్యక్షులు సంధ్య కృష్ణయ్య, పార్టీ నాయకులు రమేష్ నాయుడు, జివిఆర్ నాయుడు, జువ్వలపాటి మస్తాన్, పలుకూరు ముత్యాలయ్య తదితరులు పాల్గొని ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రసాద్ సేవలు, వ్యక్తిత్వం ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోతాయని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడం ద్వారా నిజమైన నివాళి అర్పించగలమని నాయకులు మాట్లాడుతూ తెలిపారు.

## రెడ్లపై పెరుగుతున్న అన్యాయం ఖండనీయం



### అశోక్ బాబుకు ఒక న్యాయం..

### వెంకట్రామిరెడ్డికి మరో న్యాయమా?

### రెడ్డి డెవలప్మెంట్ సొసైటీ ఆగ్రహం

**పులివెందుల - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని,ఒకే రకమైన సమస్యపై ఇద్దరు వ్యక్తులకు రెండు వేర్వేరు న్యాయాలు అమలు చేయడం దారుణమని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు.ఈ సందర్భంగా సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏపీ యన్ జి ఓ అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించి ఎమ్మెల్సీ పదవి పొందారని గుర్తుచేశారు.కానీ అదే సమయంలో ఉద్యోగుల సమస్యలపై గళమెత్తిన నాయకుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని అసిస్టెంట్ సెక్రటరీ పదవి నుండి డిస్మిస్ చేయడం శుద్ధ కక్ష సాధింపు చర్యేనని ఆయన విమర్శించారు.రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు.?ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను దాచలేదని హితవు పలికారు.?రెడ్లకు గౌరవం,విలువ మరియు సమాన న్యాయం ఇచ్చే ప్రభుత్వాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చిందని రెడ్డి సోదరులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.?కాకర్ల వెంకట్రామిరెడ్డి పై తీసుకున్న డిస్మిస్ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.?ఉద్యోగ సంఘాల నాయకులపై కక్ష సాధింపు చర్యలు ఆపాలి.?అన్ని కమ్యూనిటీలకు సమాన న్యాయం చేకూర్చాలి.?ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లెక్కల మణికంఠ రెడ్డి,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### మదనపల్లిలో కేంద్రీయ విద్యాలయం ఆరంభం!..

# పట్టణ ప్రజల కల సాకారం!!..

- నాణ్యమైన విద్యకు నూతన ద్వారం!.
- త్వరలో ఐదు ఎకరాల్లో శాశ్వత భవనాలకు శ్రీకారం
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** మదనపల్లి పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభం కావడం గర్వకారణమని, దీని ద్వారా పట్టణ వాసుల ఎన్నో సంవత్సరాల కల నెరవేరిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ స్థాయి విద్యాసంస్థ మదనపల్లిలో ఏర్పాటు కావడం ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందన్నారుబుధవారం మదనపల్లి పట్టణంలోని వలసపల్లిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల బ్యాండ్ మేళంతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపాల్, అధ్యాపకులు పుష్పగుచ్చాలతో ఆత్మీయ ఆహ్వానం అందించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. క్లాస్ వన్ గదిని ఒక విద్యార్థితో కలిసి ప్రారంభించి విద్యా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఘన చరిత్ర కలిగిన మదనపల్లిలో కేంద్రీయ విద్యాలయం స్థాపన ఎంతో విశేషమని అన్నారు. అనేక అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి విద్యాలయం ప్రారంభం కావడం శుభ పరిణామమని తెలిపారు.


రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, వారి మార్గదర్శకత్వంలో కేంద్రీయ విద్యాలయం స్థాపన త్వరితగతిన సాధ్యమైందన్నారు. మంజూరైన ఈ విద్యాసంస్థ ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రారంభం కావడానికి ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ జరిపిందని చెప్పారు. ఈ విద్యాలయం ద్వారా నాణ్యమైన, ఆధునిక విద్య అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందన్నారు. ప్రభుత్వం విద్యాలయం కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, త్వరలోనే శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు చేపడతామని చెప్పారు. ఆధునిక తరగతి గదులు, ల్యాబొరేటరీలు, క్రీడా మైదానం వంటి అన్ని సౌకర్యాలతో విద్యాలయాన్ని అభివృద్ధి చేయడంపై జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే కొత్త భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ విద్యాలయం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర వృత్తులలో పనిచేసే కుటుంబాలు, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మెరుగైన విద్య అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే అడ్మిషన్ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులు కలిసి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.

కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విద్యాలయం స్థాపనలో జిల్లా కలెక్టర్ అందించిన సహకారం అమూల్యమని తెలిపారు. ఆయన చొరవతో ప్రభుత్వ అనుమతులు త్వరితగతిన లభించాయని, భవన నిర్మాణా నికి స్థల కేటాయింపు కూడా సాధ్యమైందని పేర్కొన్నారు. అడ్మిషన్ ప్రక్రియను కలెక్టర్ నియమించిన కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల విద్య అందించేందుకు ఉపాధ్యా యులు కృషి చేస్తారని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనురాధ, డిప్యూటీ డిఇఓ లోకేశ్వర్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# వలుపు వల..!



- హనీ ట్రాప్ ముఠా గుట్టు రట్టు...!
- అమాయకులను, వ్యాపారవేత్తలే టార్గెట్
- కొందరి పోలీసుల అండతో లక్షల్లో వసూళ్లు...?

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలో అమాయకులను, వ్యాపారవేత్తలను టార్గెట్ చేస్తూ సాగుతున్న ఒక భారీ హనీ ట్రాప్ ముఠా గుట్టు రట్టయింది. మహిళల ద్వారా పరిచయాలు పెంచుకుని, ఆపై బెదిరింపులకు పాల్పడుతూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఈ ముఠా వెనుక కొందరు పోలీసు అధికారుల హస్తం ఉండటం గమనార్హం..సంపన్న వర్గాలు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, రియల్టర్లను లక్ష్యంగా చేసుకుని ఒక ముఠా వ్యవహరించిన తీరుపై పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టగా, బాధితుల సంఖ్య కూడా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం వ్యవహారం వెనుక ఒక ముఠా మాత్రమే కాకుండా కొంతమంది పోలీసు అధికారుల ప్రమేయం కూడా ఉన్నట్లు ఆరోపణలు రావడం మరింత సంచలనం సృష్టిస్తోంది. ఈ మొత్తం వ్యవహారం వెనుక ముగ్గురు సీఐల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే ఇద్దరు సీఐలను కర్నూలు డీఐజీకి అటాచ్ చేస్తూ పోలీస్ శాఖ చర్యలు తీసుకుంది. హనీట్రాప్ గ్యాంగ్ సభ్యుల మధ్య విభేదాలు వస్తే, ఓ సీఐ స్వయంగా ఫోన్ చేసి కూర్చొని మాట్లాడుకోండని సర్దిచెప్పడం గమనార్హం. పోలీసుల పేర్లు బయటకు రాకుండా ఉండేందుకు ఓ కానిస్టేబుల్ ముఠాతో బేరసారాలు సాగించిన ఆడియోలు బయటకు వచ్చాయి.

### పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే

# క్రమశిక్షణ, నిబద్ధత ఉండాలి

### డాక్టర్ రవీంద్రారెడ్డి,, డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి

### పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ఉచిత కోచింగ్ ముగింపు సమావేశం



**పులివెందుల సూర్య వాస్తవం:** పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే క్రమశిక్షణ, నిబద్ధత ఉండాలి అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ ఆఫీసర్ మరియు రామతులసమ్మ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి లు పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే ఈ ఏడాది ప్రభుత్వం నిర్వహిస్తున్న పాలీసెట్,ఏపీఆర్ జేసీ ప్రవేశాలకు పాత సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత కోచింగ్ ముగింపు సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. గత 15 రోజుల పాటు చేపట్టిన 15 నమూనా పరీక్షలలో బాలుర విభాగం లో ప్రతిభ చూపించి ప్రథమ స్థానంలో వేద వ్యాస్ రెడ్డి, ద్వితీయ స్థానం లో గిరీష్ రెడ్డి, తృతీయ స్థానంలో సుఫియాన్ లు నిలవగా... బాలికల విభాగం లో ప్రథమ స్థానం దీపిక, ద్వితీయ స్థానం రూప, తృతీయ స్థానం సలోని లు నిలిచారు. ఈ విద్యార్థులకు డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారి చంద్రశేఖర్ రావ్,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, లింగాల మండల విద్యా శాఖ అధికారి రామక్రిష్ణయ్య, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామసుబ్బారెడ్డి,డాక్టర్ ఓబుల్ రెడ్డి, వెంకటనారాయణ, సుబ్బారెడ్డి,నరేంద్ర గుప్తా,కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శేష మహేశ్వరమ్మ,శ్రీదేవి,విజయానందన్ రెడ్డి, వీర భాస్కర్,శివ గంగాధర్ రెడ్డి, సురేష్ రెడ్డి,సూర్య నారాయణ రెడ్డి,సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా బహుమతులు మరియు ఉపాధ్యాయ బృందం కి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవిలో పేద విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చిన ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకొని క్రమశిక్షణ తో ముందుకు సాగితే ప్రతి విద్యార్థికి విజయం దక్కుతుందని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లిన తర్వాత రాజు లాగా సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మాట్లాడారు. చివరగా నిర్వాహకులు రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాస్ కల్కి2కి


# టైటిల్ ఫిక్స్ చేశారా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ఎపిక్ సైన్స్ ఫిక్షన్ మూవీ -కల్కి 2898ఏడీ-. నాగ్ అశ్విన్ డైరెక్షన్‌లో వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాతకంగా రూపొంది బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైనే వసూళ్లని రాబట్టి సీక్వెల్‌పై అంచనాల్ని పెంచేసింది. దీపికా పదుకునే హీరోయిన్‌గా నటించిన ఈ మూవీలోని ఇతర కీలక పాత్రల్లో అశ్వద్ధామగా అమితాబ్ బచ్చన్, సుప్రీం యాస్కిన్‌గా కమల్ హాసన్, మరియమ్‌గా శోభన, రూమీగా రాజేంద్రప్రసాద్ తదితరలు నటించారు. భూమిపై ప్రధాన నగరం, కలియుగాతం సమయంలో భూమిపై చివరి నగరం కాశీ నేపథ్యంలో.. శంభాల..దేవుడి ఆగమనం వంటి డివోషనల్ ఎలిమెంట్స్‌తో కల్కి అవతారం పుట్టక, దాని చుట్టూ జరిగిన నాటకీయ పరిణామాలని చూపిస్తూ ఓ ఫిక్షనల్ సైన్స్ థ్రిల్లర్‌గా దీన్ని నాగ్ అశ్విన్ తెరకెక్కించిన తీరు, సినిమా ప్రారంభంలో కురుక్షేత్ర సంగ్రామం..సినిమా చివర్లో అర్జునుడు, కర్ణుడు అశ్వద్ధామ కోసం యుద్ధం చేయడం..వంటి అంశాలని చూపిస్తూ ప్రేక్షకుల్ని ఆ నాటి కాలానికి తీసుకెళ్లింది. ఫాశ్రీంశీ =ఘుం - గ్లామర్ తో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న మిరాయ్ బ్యూటీ.. ఇక సుప్రీమ్ యాస్కిన్‌గా కమల్ హాసన్ పూర్తి స్థాయి పాత్రని పార్ట్ 1లో చూపించలేదు. కల్కిగా ప్రభాస్ నట విశ్వరూపాన్ని కూడా ప్రదర్శించలేదు. వీరికి సంబంధించిన కీలక ఘట్టాలని పార్ట్ 2లో చూపించబోతున్నానని దర్శకుడు హింట్ ఇవ్వడంతో పార్ట్ 2పై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఇటీవలే ఈ మూవీ షూటింగ్ మొదలైంది. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ శివార్లలో శర వేగంగా షూటింగ్ జరుగుతోంది. కీలకమైన ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసం మేకర్స్ హైదరాబాద్ శివార్లలో భారీ సెట్‌ని ఏర్పాటు చేశారు. అక్కడే కీలక ఘట్టాలని భారీ ఎత్తున చిత్రీకరిస్తున్నారని తెలిసింది. తాజాగా వేసిన భారీ సెట్‌లో చిత్రీకరించే కీలక సన్నివేశాల్లో కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్‌లతో పాటు ప్రభాస్ కూడా పాల్గొంటారని సమాచారం. అంతే కాకుండా ఈ సీక్వెల్‌లో పురాణ ఇతిహాసాలకు సంబంధించిన కీలక ఘట్టాలు అధికంగా ఉంటాయని, ఇవి ప్రేక్షకుల్ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తారని ఇన్ సైట్ టాక్. కల్కి పుట్టుకకు సంబంధించిన ప్రధాన ఘట్టాలు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని చెబుతున్నారు.పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో ప్రభాస్ క్యార్టర్ చాలా పవర్ ఫుల్‌గా ఉంటుందని, కల్కి అవతారంలో ప్రభాస్‌పై వచ్చే సన్నివేశాలు గూస్ బంప్స్ తెప్పిస్తాయని ఇండస్ట్రీ వర్గాల కథనం. ఇక ఈ మూవీకి -కర్ణ 3102 దీజ- అనే టైటిల్‌ని దర్శకుడు నాగ్ అశ్విన్ ఫిక్స్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. అంటే ఈ టైటిల్ నిజమైతే పార్ట్ 3ని కూడా నాగ్ అశ్విన్ ప్లాన్ చేస్తున్నాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వచ్చే ఏడాది అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందకు రానున్న ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాల్సిందే.

## హిట్ మెషీన్

# ఆ ఇద్దరిని ఫిక్స్ చేశాడుగా!



బ్యాక్ టు బ్యాక్ సంక్రాంతికి బ్లాక్ బస్టర్లని తన ఖాతాలో వేసుకుంటున్న హిట్ మెషీన్ అనిల్ రావిపూడి 2027 సంక్రాంతి రేస్‌ని కూడా బుక్ చేసుకున్నాడు. ఈ ఏడాది సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించగా ప్రేక్షకుల ముందుకొచ్చిన మూవీ -మన శంకర వరప్రసాద్‌గారు-. ఫ్యామిలీ ఎమోషన్‌ని ప్రధానంగా తీసుకుని దానికి తనదైన మార్కు హాస్యాన్ని, యాక్షన్‌ని జోడించి తెరకెక్కించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచి భారీ వసూళ్లని రాబట్టింది. చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లని రాబట్టిన సినిమాగా నిలిచి ఆశ్చర్యపరిచింది. ఈ ఏడాది సంక్రాంతి బరిలో నిలిచిన ఈ సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్‌ని సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లు రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురి చేసింది. ఈ స్థాయిలో ఈ ఏడాది అత్యధిక వసూళ్లని రాబట్టిన తెలుగు సినిమాగా సరికొత్త రికార్డుని నెలకొల్పింది. ఈ బ్లాక్ బస్టర్ సక్సెస్‌తో కొంత రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లిపోయిన అనిల్ రావిపూడి ప్రస్తుంతం తన తదుపరి మూవీకి రెడీ అయిపోతున్నాడు. ఇందులో విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్ హీరోలుగా నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై యువ నిర్మాత సాహు గారపాటి ఈ మూవీని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ సమర్పణలో తెరపైకి రానున్న ఈ మూవీ కోసం ఇద్దరు హీరోయిన్‌ల పేర్లు గత కొన్ని రోజులుగా వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా వారిని దర్శకుడు అనిల్ రావిపూడి ఫైనల్ చేసేశారని తెలిసింది. ఇంతకీ ఆ ఇద్దరు క్రేజీ హీరోయిన్‌లు మరెవరో కాదు.. ఒకరు కీర్తి సురేష్, మరొకరు కృతిశెట్టి. ఈ ఇద్దరిలో కీర్తి సురేష్‌ని వెంకీకి జోడీగా తీసుకోగా, కల్యాణ్ రామ్‌కు జోడీగా కృతిశెట్టిని ఫైనల్ చేశారని మూవీ టీమ్ వెల్లడించింది. తనకు కలిసొస్తున్న ఫ్యామిలీ సెంటిమెంట్స్‌ని జోడించి తన మార్కు కామెడీతో ఈ సినిమాని తెరపైకి తీసుకురావాలని దర్శకుడు అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నాడు. ఇందులో భాగంగానే ముందుగా హీరోయిన్‌లని ఫైనల్ చేసిన అనిల్ జూన్ నుంచి రెగ్యులర్ షూటింగ్‌ని ప్రారంభించబోతున్నారని తెలిసింది. వచ్చే ఏడాది సంక్రాంతికి భారీ స్థాయిలో ఈ మూవీని రిలీజ్ చేయాలని అనిల్ కసరత్తులు చేస్తున్నాడు. వెంకీ మామతో అనిల్ కిది ఐదవ సినిమా. కల్యాణ్ రామ్ కిది రెండవ మూవీ. ఎఫ్ 2 తరహాలో ఫ్యామిలీ ఎమోషన్స్ చుట్టూ తిరిగే ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా దీన్ని రూపొందిస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది.



## లక్నోపై

# రాజస్థాన్ ఘన విజయం..

### పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి 'రాయల్స్'

- సొంత మైదానంలో 40 పరుగుల తేడాతో ఓడిపోయిన లక్నో
- తొలుత బ్యాటింగ్ చేసి 159 పరుగులు చేసిన రాజస్థాన్
- 119 పరుగులకే కుప్పకూలిన లక్నో సూపర్ జెయింట్స్



రాజస్థాన్ రాయల్స్ చేతిలో లక్నో సూపర్ జెయింట్స్ తన సొంత మైదానంలో ఓటమి చవిచూసింది. ఐపీఎల్ 2026లో భాగంగా లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి ఏక్నా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 40 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేయగా, 160 పరుగుల లక్ష్యంతో క్రీజులోకి దిగిన లక్నో 18 ఓవర్లలో 119 పరుగులకే ఆలౌట్ అయింది. లక్నో చివరలో 15 పరుగుల తేడాలో ఐదు వికెట్లను కోల్పోయింది.

లక్నో సూపర్ జెయింట్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 159 పరుగులు చేసింది. చివరి ఓవర్‌లో లక్నో బౌలర్ మయాంక్ అగర్వాల్ ఏకంగా 20 పరుగులు ఇచ్చాడు. దీనితో రాజస్థాన్ స్కోర్ 150 దాటింది.

ప్రారంభంలో దూకుడు మీదున్న జైశ్వాల్‌ను మహమ్మద్ షమీ పెవిలియన్‌కు పంపించాడు. మూడో ఓవర్ వేసిన షమీ వరుస బంతుల్లో జైశ్వాల్, ధ్రువ్ జురెల్‌లను ఔట్ చేశాడు. దీంతో రాజస్థాన్ ఆట నెమ్మదించింది. షమీ, ప్రిన్స్ యాదవ్, మోహ్సిన్ ఖాన్ తలా రెండు వికెట్లు తీశారు. రాజస్థాన్ ఆటగాళ్లలో రవీంద్ర జడెజా (43), జైస్వాల్ (22), హెట్మెయర్ (22) శివమ్ దుబే (19) పరుగులు చేశారు.

ఆ తర్వాత ఛేదన ప్రారంభించిన లక్నో మొదటి రెండు ఓవర్లలోనే కీలక రెండు వికెట్లను కోల్పోయింది. నాండ్రే బర్గర్ బౌలింగ్‌లో రిషబ్ పంత్ డకౌట్‌గా వెనుదిరిగాడు. లక్నో ఆటగాళ్లలో మిచెల్ మార్ష్ 41 బంతుల్లో 55 పరుగులు చేసి రాణించాడు. మిగిలిన వారు ఎవరూ ఉత్తమ ప్రదర్శన కనబరచలేదు. జోఫ్రా ఆర్చర్ 3, బ్రిజేష్ శర్మ, నాండ్రే బర్గర్ రెండేసి వికెట్ల చొప్పున తీసుకున్నారు.

పంజాబ్ కింగ్స్ ఆరు మ్యాచ్‌లకు గాను ఐదింట గెలిచి 11 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పటి వరకు 4 పాయింట్లతో బెంగళూరు, హైదరాబాద్, రాజస్థాన్ రెండు, మూడు, నాలుగో స్థానాల్లో ఉన్నాయి. లక్నోపై విజయం సాధించడంతో మొత్తం పది పాయింట్లు సాధించిన రాజస్థాన్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది.

## గోవా వేదికగా
## శాఫ్ మహిళల

# ఛాంపియన్‌షిప్

**గోవా:** శాఫ్ మహిళల ఛాంపియన్‌షిప్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. మే 24నుంచి జూన్ 7వరకు గోవా వేదికగా జరిగే శాఫ్ మహిళల ఛాంపియన్‌షిప్‌లో భారత్‌తోపాటు డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్, మాల్దీవులు కూడా బరిలో దిగనున్నాయి. 'గోవాలో శాఫ్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరగనున్న క్రమంలో ఆలిండియా ఫుటల్‌బాల్ ఫెడరేషన్ దక్షిణ ఆసియా ఫుటబాల్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ పురుషోత్తం కట్టెల్ బుధవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఫటోర్దాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆరుజట్ల మధ్య టైటిల్ సంగ్రామం జరగనుంది.

ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్‌కు దశాబ్దకాలం తర్వాత మరోసారి ఆతిథ్య హక్కులు దక్కాయి. భారత్ శాఫ్ టోర్నీ జరగనున్న క్రమంలో పాకిస్తాన్ మహిళలజట్టు టోర్నీనుంచి వైదొలిగింది. రెండు గ్రూపులో టాప్-2లో నిలిచిన జట్లు సెమీస్‌లో తలపడతాయి. సెమీస్‌లో గెలిచిన రెండుజట్ల మధ్య టైటిల్ సంగ్రామం జరగనుంది. గత రెండు ఎడిషన్‌లలో భారతజట్టు అద్భుత ప్రతిభను కనబర్చింది. 2022, 2024లలో బంగ్లాదేశ్, నేపాల్ జట్ల చేతిలో ఫైనల్లో ఓడి రన్నరప్‌గా నిలిచింది. 2019 ఫైనల్లో ఆతిథ్య నేపాల్‌పై భారత మహిళలజట్టు 3-1 గోల్స్ తేడాతో ఓడించి చివరిసారిగా టైటిల్‌ను కైవసం చేసుకుంది.

**గ్రూప్‌లు...**

- గ్రూప్-ఏ: నేపాల్, శ్రీలంక, భూటాన్
- గ్రూప్-బి: ఇండియా, బంగ్లాదేశ్, మాల్దీవులు



# మహిళలు, చిన్నారుల భద్రతకు

# ప్రభుత్వం, పోలీసు శాఖ పెద్దపీట

## - తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## : అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం, పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. అనంతపురంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన సదస్సులు మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కల్పించారు. సమాజంలో పెరుగుతున్న వివిధ నేరాల నేపథ్యంలో మహిళలు, పిల్లలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.సదస్సులో భాగంగా ఎస్పీ మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కీలక సేవలను పరిచయం చేశారు. ముఖ్యంగా శక్తి యాప్ మరియు స్త్రీ రక్ష పోర్టల్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని వివరించారు. ఈ యాప్‌లు మహిళలకు రక్షణగా నిలుస్తాయని, ప్రతి మహిళ వీటిని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా... బాల్య వివాహాల దుష్ప్రభావాలు మరియు పోక్సో చట్టం గురించి సవివరంగా అవగాహన కల్పించారు. చిన్నారులపై జరిగే నేరాలకు ఈ చట్టం కఠినంగా అమలవుతుందని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు.సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు, ఓటిపి మోసాలు వంటి అంశాలపై కూడా ఎస్పీ గారు వివరించారు. గత ఏడాది జిల్లాలో అన్ని రకాల చోరీలలో రూ. 5 కోట్లు సొత్తులు పోగొట్టుకోగా, అదే సైబర్ నేరాలలో రూ. 61 కోట్లు పోగొట్టుకోవడం చూస్తే సైబర్ నేరస్తుల మోసాలు



ఎంత ప్రమాదకరమో అవగతమౌతోందన్నారు. అనుమానాస్పద కాల్స్ మెసేజ్‌లు మరియు యాప్‌లకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.జిల్లా స్థాయిలో మహిళలపై నేరాల పరిస్థితిపై గణాంకాలను వెల్లడిస్తూ, 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో "క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్" కేసులు సుమారు 10 శాతం తగ్గినట్లు తెలిపారు. ఇది పోలీసుల కృషితో పాటు ప్రజలలో పెరిగిన అవగాహన ఫలితమని ఆయన పేర్కొన్నారు.గంజాయి,





తదితర మాదక ద్రవ్యాల కట్టడికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా, సాగు లు సమాచారం తెలిస్తే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు చేరవేయాలన్నారు.ఈకార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మజ, మహిళా అడ్వకేట్ శశికళ మరియు నగరంలోని పలు కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు



## ఇన్నర్ రింగ్ రోడ్డు రెండవ దశ పనులకు శ్రీకారం

**కుప్పం -సూర్య వాస్తవం:** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకత కుప్పంలోని ప్రతి రోడ్డుకు కనెక్టివిటీ పెంచడంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ లక్ష్యంతో 2014--2019 కాలంలో ఇన్నర్ రింగ్ రోడ్ పనులను నిధులు మంజూరు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు పూర్తి చేయక పోవడం తో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2,3వ దశ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక దృష్టితో రూ.30 కోట్లు మంజూరు చేశారు. ఇందులో భాగంగా 2 వ దశపనులకు కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డీకే పల్లె చెరువు వద్ద బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. మరో నాలుగు నెలల్లో 3వ దశ పనులను కూడా ప్రారంభించి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్సీ కంచర్ల తెలిపారు. అత్యంత సుందరంగా, నాణ్యతతో రోడ్లను నిర్మించి ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తున్నామని మీడియా కు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తో పాటు టీటీడీ బోర్డు సభ్యులు వైద్యం శాంతారాం, సీనియర్ నేత గోపీనాథ్, కౌన్సిలర్ దాము,రెస్కో డైరెక్టర్ శివ,నేతలు కణ్ణన్ మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దొడ్డి ఊరి దేవర కార్యక్రమంలో టీడీపీ నాయకులు



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలం పెద్దొడ్డి గ్రామస్తుల, కూటమి నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు పెద్దొడ్డి గ్రామంలో శ్రీ శ్రీ పెద్దమ్మ ఉరి దేవర కార్య క్రమంలో పాల్గొని పెద్దమ్మ తల్లికి పూజా కార్యక్రమం నిర్వహించి గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు గ్రామ దేవర మహోత్సవానికి మాజీ జిల్లా



అధ్య క్షులు,రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మరియు ఎస్టి కమిషన్ మెంబర్ వెంకటప్ప మరియు గుంతకల్ నియో జకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుత్తి, పామిడి టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలం దరూ ఆయురారోగ్యాలుతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుమ్మనూరు ఈశ్వర్ కి శాలువా కప్పి గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలక డం జరిగింది.అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ గ్రామంలో కార్యకర్తల ఇంటింటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు, పెద్దొడ్డి గ్రామ స్తులు, కూటమి నాయకు లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## యువకెరటం వైప్రణయరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అంకంపల్లి వైస్సార్సీపీ నాయకులు

**ఉరవకొండ- సూర్య వాస్తవం** :నిరంతరం ప్రజల కోసం శ్రమించే మన ఉరవకొండ యువ కెరటం, ప్రజా నాయకుడు వై ప్రణయ్‌రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ త్రిలోకనాథ్ రెడ్డి అంకంపల్లి వైస్సార్సీపీ మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి మాజీ సర్పంచ్ రుద్రానంద యాదవ్ బీసీ సెల్ ఉపాధ్యకుడు బోయ నాగరాజు యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు అశోక్ యాదవ్ , ఇతర వైస్సార్సీపీ నాయుకులు యువనాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.



# గిరిజనుడు మృతి పై ప్రత్యేక విచారణ

## - నాయుడుపేట డి యస్ పి. చెంచుబాబు



**దక్కిలి-సూర్య వాస్తవం :** దక్కిలి మండలం ఎగువ లింగసముద్రం యానాది కాలనీకి చెందిన బుట్ల శీనయ్య (40)గత శుక్రవారం తన పూరిగుడిసెలో అనుమా నాస్పదంగా మృతి చెందిన ఘటనపై ఆయన భార్య చెంచమ్మ ఫిర్యాదు మరియు ఎఫ్ఐఆర్ లో లోపాలు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ రిటైర్డ్ జడ్జి గుర్రప్ప, లీగల్ టీం అడ్వకేట్ జయచంద్ర ఆ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి జోరపల్లి వెంకటేశ్వర్లు సహకారంతో బాధిత మహిళ చెంచమ్మ సోమవారం తిరుపతి జిల్లా జిల్లా పోలీస్ అధికారిని కలిసి వివరించగా స్పందించిన జిల్లా ఎస్పీ ఆదేశాలతో బుధవారం నాయుడుపేట డి.ఎస్.పి చెంచుబాబు, వెంకటగిరి వలయాధికారి రోశయ్య, బాలాయపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గోపి సమక్షంలో ఎగువ లింగసముద్రం యానాది కాలనీలో బాధిత మహిళను పరామర్శించి ఆమెనుండి జరిగిన సంఘటన వివరాలను డి.ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. బుట్ల. శీనయ్య అనుమాస్పద మృతికి



కారణం వేముల దశరథ నాయుడు రాయితో ఉన్మాదిలా విశిక్షణారహితంగా దాడి చేయడంతోనే శరీరం లోపల బలమైన గాయాలతో చనిపోయినట్లు బాధిత మహిళ పోలీస్ అధికారులు తనగోడును వెళ్ళబుచ్చుకున్నట్లు తెలిసింది. నిందితుడిపై చాలామంది కాలనీవాసులు కూడా ఫిర్యాదు చేశారు. అనంతరం ఘటన జరిగిన ప్రదేశాన్ని, మృతుడి పై దాడి చేసిన రాయి అన్నిటిని సమగ్రంగా పరిశీలించారు. నిందితుడి పొలంలో ఎలాంటి పంట లేని పరిస్థితి. బాధితులు నిందితుడు పొలంలో మేస్తున్నాయన్న కారణంతో దాడి చేయడానికి కారణం వడ్డీ డబ్బులు ఇవ్వకపోవడం, గిరిజనులను ఏం చేసినా అడిగేవారు ఉండరన్న కారణంతో ఈ ఘాతకానికి పాల్పడినట్లు పోలీస్ అధికారులకు బాధ్యత మహిళ వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డియస్పి. చెంచుబాబు మాట్లాడుతూ నిందితుడి పై ఎఫ్ఐఆర్ లో అదనపు క్రిమినల్ సెక్షన్స్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటికేసు చేరుస్తున్నట్లు తక్షణం నిందితుడు వేముల దశరథ నాయుడు ను అరెస్టు చేయాలని పోలీసులును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి వెంకటేశ్వర్లు,బహుజన వాలీశీటర్ పోర్స్ రాజేష్, కోరముట్ల. కృష్ణ తదితరులు ఉన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )